
శ్రీ రఘునాథ భూపాల శతకము



శ్రీ

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ రఘువంశభూషణ
శతకము.


ఇయ్యది
శ్రీ [illegible] సంప[illegible]నిష్ఠ
శిష్యుండగు [illegible] బుచ్చికవి
విరచితము.

మొదటికూర్పు 1000 ప్రతులు.

ఆంధ్రముద్రణాలయము,
విజయనగరము.

1924

 [వెల — రు. 0—2—0





శుభమస్తు అవిఘ్నమస్తు.

శ్రీ రఘువంశ భూషణ శతకము.



ఉ॥ శ్రీవసుధాతనూజయగు ♦ సీతతలాడ గవంకమిచ్చియా
పైవిరివంటి సన్ననగు ♦ పైటచెఱంగు సురంటఁబట్టి చే
వీవగ లక్ష్మణానుజుఁడు ♦ విల్లమ్ములుకుల్గొని శైటనిల్వ ని
త్రావళిఁ దీర్చుకొంటివిగ ♦ దా వనిలో రఘువంశభూషణా. 28

ఉ॥ కాముముఖారి వర్గపరి ♦ కల్పితశిక్ష భరించియున్న నా
కేమియుఁదోచలేదు తరి ♦ యించు నుపాయము గానరాదు నే
నీ మమకారకూపమున ♦ నీడిగిలంబడి యుంటినింకయుఁ
నామనవిచ్చగింపఁ దరు ♦ ణంబిడవా రఘువంశభూషణా. 29

ఉ॥ సమ్మతిఁగొన్న యోగిమణి ♦ సంసృతికూపములోఁదను ప్రమా
దమ్మునఁ బడ్డఁబంకకలి ♦ త స్థితినంటడు బంకమంటిలోఁ
ద్రిమ్మరుచుండినన్ మురికిఁ ♦ దేరనికుమ్మరి పుర్వుకైవడిన్
జమ్మదు తన్నెఱుంగకయె ♦ సంగుఁడవున్ రఘువంశభూషణా.

చ॥ సిరినిడుమన్న జ్ఞానిపరి ♦ షింపగరాదని యందువైన సం
సరణవిముక్తి నిమ్మనిన ♦ జన్మపరంపరలన్ తపఃపున
శ్చరణలభించు నందువిఁక స్వర్గమమోక్షమ నిన్ను వేడినన్
సరిసరి యెంతదాతవు య ♦ శంబిడియా రఘువంశభూషణా. 4

ఉ॥ మత్సరమూని ఘాతలవ • మానములం బచరించి యెట్టి యా
పత్సమయంబునందుఁ బోర • పాటునఁదోడ్పడఁబోఁక యెంతయున్
గుత్సితబుద్ధిఁ జూపితినిఁ • గ్రూరుఁడనై యవియెంచకుండ నీ
వత్సలతానియుక్తిఁ గన • వచ్చువొకో రఘువంశభూషణా. 5

ఉ॥ కాలము వెళ్ళఁబుచ్చితి సు • ఖంబుగ నీదయవల్ల నీపయిన్
బాలను ముంచ నెంచితివొ • వారిని ముంచెదవో యెఱుంగఁగా
జాల నరుండనౌటఁ గలు • షంబులు గల్గక మానవందునన్
దాలిమిఁ దూలితోల్లిదయఁ దప్పకుమీ రఘువంశభూషణా. 6

ఉ॥ మారుని క్రూరకర్మపశు • మాత్రులనీ భవపంకిలంబులోఁ
జేరిచి యీషణత్రియవి • శిష్టపరిశ్రమముంచి మాటుటన్
సైరణఁ దూలియున్న కిటి • చాడ్పున నెక్కనిమేషమేనియున్
దీరిక లేదు నిన్ను విను • తించుటకున్ రఘువంశభూషణా. 7

తలపక సజ్జనంబులకు • దారసుతోదర పోషణార్థమై
సలిపిన కామ్యకర్మముల • సంగతిలోఁబడి యున్నవాఁడ మా
యలు సుళువైన నక్క విన • యంబులు చాటునఁ గాంచి హేళనల్
నలు పురిలోనఁ జేసినను • నవ్వకుమా రఘువంశభూషణా. 8

నీతినిఁ జెప్పవచ్చుఁ దన • నేర్పుకొలందినిలాతివారికా
రీతిని నీభవంబునఁ జ • రించుట కష్టము మూర్ఖలోక సం
ప్రీతినిమిత్తమై వినయ • వేషముకై తవభావమూని ప్ర
ఖ్యాతినిఁ గొంటెఁ దాచఁబని • గాదు సుమీ రఘువంశభూషణా. 9

పరమతపఃప్రదీప్తి నరి • వర్గము నింద్రియ పంచకోద్ధతిన్
కఱచినమానులెల్ల వని • తా కనకాదులపట్ల దాసులై
తిరిగిరి జన్మకున్ సహజ • దీధితి నేనొకలెక్కగాదు నన్
దురితునిగాఁ దలంచుకొని • దూరకుమా రఘువంశభూషణా. 10

చ॥ చదువు గుఱించి నాగురువు • సల్పిన బోధలు శైశవంబునన్
మదినిఁ గరంచ లేదిపుడు • జ్ఞప్తికి వచ్చి సుధానిధానమై.

చెదరఁగజేయుచున్నయవి ♦ చేతులుగాలిన వెన్కనాకులన్
వెదకినయట్లు కోర్కెనెర ♦ వేరునొకో రఘువంశభూషణా. 11
చ॥ స్మరశరవహ్నివావి వసు ♦ వల్ గణియింపక యౌవనంబునన్
దరుణులపాలికావునయి ♦ దాయముఁగాయము ధారవోసి సి
గ్గరిసిఁదుచ్ఛభోగములఁ ♦ గాంక్షజనించుట నైహికంబునన్
బరమునఁగల్గునాసుఖము ♦ భ్రష్టులకున్ రఘువంశభూషణా. 12
ఉ॥ దేహము గాలిలోనిడిన ♦ దీపముపుట్టుక నీటిబుగ్గ సం
దేహము చిత్తవృత్తియని ♦ నేను నెఱింగియు నీదుమాయచే
మోహమెదిర్చి జ్ఞానబల ♦ ముక్ గృశియింపఁగఁ జేయుచుండెఁద
ద్దోహదమైన భక్తిదయ ♦ తో నిడుమా రఘువంశభూషణా. 13
ఉ॥ కన్నులపండువయ్యెఁగల ♦ఁ గాంచుటవేఁకువ వేళఁదావకీ
నోన్నతనీలదేహము స ♦ముజ్వలరూపముఁ జారునేత్రముల్
మన్ననఁజేసి నాయెదుట ♦ మాటలనాఁడివరంబులిచ్చు సం
పన్నతయింక నెన్నటికిఁ బట్టునొకో రఘువంశభూషణా. 14
ఉ॥ భూసురునైకమత్యముఁ బ్రి ♦ భుప్రతిభాపటిమంబు వైశ్య వి
శ్వాసముశూద్రజాతి మృదు ♦ సత్యసుభాషితముల్ ప్రపంచ కా
వాసములైన భక్తిరస ♦ బద్ధులుగారని లోపమొక్కటిన్
జేసితివెంతయున్ జతుర ♦ శ్రేమ షివే రఘువంశభూషణా. 15
చ॥ కలుషము లెల్లఁబాపి కడ గంటిజెడఁగులఁదన్ని నీపద
స్థలముల భక్తిఁగొల్పి యిహ ♦ సాధనభూత చతుర్విధక్రియా
ఫలములఁగల్గఁజేసి తరు ♦ వాత విముక్తినొసంగవేఁడెదన్
బులగముమీఁదపప్పనఁగఁబోవకుమీ రఘువంశభూషణా. 16
చ॥ వరవుఁడఁ గల్మషంబుగల ♦ వాఁడమహాకృపణుండనే సరి
ఝరిభపమందుఁజొచ్చిదరి సంగతినెంతకుఁ గానలేక చా
లరవిలి యుంటినే శరణి ♦ లాలనతో ముదతుండఁజేసెదో
జరపవెయార్తభూవిబుధు ♦ సాంత్వనముల్ రఘువంశభూషణా. 17

ఉ॥ దారసుతోదరావనకుఁ ♦ దైలఘటాది సమస్తదానముల్
కోరిప్రతిగ్రహించితినిఁ ♦ గొన్నిదినంబులు నీచసేవలన్
దేరివిఘాతముల్ సలిపి ♦ తిన్ ధనమూలమిదం జగత్తనన్
సైరణఁజేసిముక్తిని నొ ♦ సంగవలెన్ రఘువంశభూషణా॥ 18

ఉ॥ నాపలవంటి పామర జ ♦ నంబుల కుత్తుకలుత్తరించి-త
ద్గోపనమైన విత్తముల ♦ దొంగిలిఘాతలఁజేసినాఁడనే
పాపభయంబులేక భవ ♦ పాశనిబద్ధుడనై ధనాశచేఁ
గోపముఁబూనకుండఁ గనుఁ ♦ గొమ్ముదయన్ రఘువంశభూషణా॥ 19

ఉ॥ దాతవుదైవమంచు ననుఁ ♦ దత్పరబుద్ధిధనార్థులెందరో
చేతులుసాచియాచనముఁ ♦ జేయమఃఖస్తుతు లేలగవ్వయున్
ఖ్యాతికినీయఁజాల వడి ♦ గాఁజనుఁడీయని తూలఁగొట్టుచున్
గాతరసేయనైతిఁగడఁ ♦ కన్ బుడుకున్ రఘువంశభూషణా॥ 20

క॥ ప్రియకరభోగముల్ గనియ ♦ దృష్టమదృష్టమటంచు నీమణ
త్ప్రియ పరమైనయర్థము వ్య ♦ ధాగ్రహీయించి మనోరవింవ మ
వ్యయమగు భక్తిమార్గపర ♦ మైన యథార్థము సంగ్రహింపదే
భయమునన్నో యొకింత దెలు ♦ పన్వలయున్ రఘువంశభూషణా॥ 21

క॥ వనమునమన్న నేమి పుర ♦ వాసముఁజేసిననేమి యొక్కటే
మనమున నాగజేంద్రుని స ♦ మానముగా భవబంధముక్తి సా
ధనమని నీపదాబ్జముల ♦ ధ్యానముఁజేసిన భక్తలోకముల్
గానఁదగుకోర్కెలెల్లఁ గయికొందురుగా రఘువంశభూషణా॥ 22

చ॥ పడవలమీఁద వెళ్ళి పరి ♦ పాటిగ గౌతమిఁదాటి త్రోవలో
బడలికకల్గకుండుటకుఁ ♦ బట్టినమందలి వీరభద్రునిన్
గడవకచూచి భద్రగిరి ♦ కల్పితతావక దర్శనంబు పా
ల్పడుటయె జన్మమెత్తిన ఫ ♦ లంబుగదా రఘువంశభూషణా! 23

చ॥ హృదయమువెన్నవంటిదఁట ♦ యీక్షణముల్ప్రేమబిందుజాలముల్
మృదుమధురంబులైనవట ♦ మెల్లనిమాటలు నీగుణాదు లొ

ప్రిదమయినట్టి వంటయుఁక • భేషజసంస్తుతిసేయునేలనా
సదృశులు నీపదాబ్జ పరి • చారకులై రఘువంశభూషణా 25

ఉ॥ తానము మీఁదుగట్టిజప • తావళముల్ మెడఁజుట్టి సంధ్యకున్
బోనము వెట్టి పంచదశి • పుస్తకమక్కునఁబట్టి దాంభికం
బూనినలాభమేమి పర • యోగ్యకరంబగు భక్తి నిశ్చల
జ్ఞానములేని మత్సదృశ • సాధులకున్ రఘువంశభూషణా. 26

ఉ॥ పుట్టితిఁ బాలతేరునఁ బ్రి • భుస్థలిబొబ్బిలిఁ జేరుకొంటిఁగ
న్పట్టితి బుద్ధిశాలిగతి • నల్వురులేఖకు లున్నచోట నూ
కొట్టితిఁ గార్యతంత్రిమా లఁ • గూళలమాటల నింతకాలము న్
దట్టితినేమి యీపయి నొ • నర్చెదవో రఘువంశభూషణా. 27

ఉ॥ మాతృకలన్యభామినులు • మానమలంకృతి సత్యమాజ్ఞయున్
నీతినిదానవర్తనలు • నీసుగుణంబులు భక్తలోక సం
ప్రీతివిధానహార్మ్యము సు • భిక్షముశిష్టజనాసనంబు ప్రి
ఖ్యాతివిహారధామమునఁ • గాఁదగవో రఘువంశభూషణా. 28

ఉ॥ భోగము త్యాగమంతమను • మూఁడుగుణంబు లిహంబులోన న
ద్యోగిజనంబు విత్తవిని • యోగనిదానముగా గ్రహించి సం
భోగపదాన్యసక్తి ధన • మున్ గడియింతురు నాశనార్థమై
నాగతిలోభు లార్జన మె • నర్తురహో రఘువంశభూషణా. 29

ఉ॥ పోఁడిమిమంచిగంధపొడి • మూటలమోసియు దానివాసనల్
గాఁడిభపట్టలేని గతి • గానితిహాసపురాణముఖ్యముల్
పాడితిఁగానిముక్తి గురుకు • లంబున వాసముఁజేసి ముక్తికిన్
జాడలెఱుంగనైతి నల • సప్రతిభన్ రఘువంశభూషణా. 30

చ॥ శమముదమంబు మానిమతి • జాడ్యమునన్విహరించినాఁడఁ బ్రి
యమున మృగంబుచందమున • నాయపరాధముఁబట్టిదిట్టరా
యమభటులేగుదెంచి తుది • నారడిపెట్టెద రేమొ యన్నభీ
తిమునిఁగియుంటి నన్నెటుల • తేల్చెదవో రఘువంశభూషణా, 31

చ॥ మనువుల నీళ్ళ వాయసము ♦ మాడ్కినిఁ ద్రిమ్మరి స్థూలదేహముల్
దడిపినమాత్రశుద్ధియగు ♦ నామలినంబగు చిత్తమంచమై
సుడియని సూక్ష్మదేహముఁ ద్రి ♦ శుద్ధిగముంచక నీపదద్వయిన్
బొడమినయట్టి భక్తిరస ♦ పూరములో రఘువంశభూషణా. 32

చ॥ వినయవిధేయులై పరులు ♦ వేఁడినఁ జూడని యట్లు వారి యె
త్తనియసుమచ్ఛవంబుల న ♦ దా వికృతాకృతితో సవారిపైఁ
జనియెడి రాచదయ్యముల ♦ శక్తిఁ గొలందిని నాశ్రయించి ని
న్ననుపమ భక్తితోఁ గొలువ ♦ నైతిఁగదా రఘువంశభూషణా. 33

చ॥ కరిగతిఁ దృప్తిఁ బొంది మమ ♦ కారము నన్విహరించి నాఁడముల్
సరియగు తెల్విఁ గైకొనమి ♦ సర్వమెఱింగితినంచు నిష్ఠ త్వ
చ్చరణము లాశ్రయించిన క ♦ తంబుననించుక బోధకల్గి కా
వరమునడంచుకొంటి గత ♦ వాదినినై రఘువంశభూషణా. 34

ఉ॥ తోటలఁ బేటలన్ బసుల ♦ దూడల మేడలఁ జూచి వాచి నా
నాటికి శాశ్వతమ్ములని ♦ నమ్మి భవమ్మున నెమ్మి గ్రిమ్మ యే
నాటికి నీదుపాదనలి ♦ న త్రలపై దృఢభక్తి లేక ము
మ్మాటికి ముక్తినొందకుఁ ♦ మా జనముల్ రఘువంశభూషణా.

ఉ॥ మూల్యము లేని మంచితరి ♦ బుచ్చితి నూరక యాటపాటలన్
బాల్యములో ధ్రువంబ నిజ ♦ వంబున జవ్వనమందుఁ జిత్తవై
కల్యముఁ జెంది కీర్తిధన ♦ గారముల్వీడనాఁడి జన్మసా
ఫల్యముగల్గకుండ నెగఁ ♦ బ్రాకితినే రఘువంశభూషణా. 36

ఉ॥ సమ్మతి నాదినీదియని ♦ సౌఖ్యము దుఃఖముఁ బొందుచే ప్రవా
హమ్మునఁ గూఁడు కాష్ఠముల ♦ యట్లత మంత ఋణానుబంధరూ
పమ్మున దార పుత్రపశు ♦ వారముఖంబులు కల్గియాబముల్
పిమ్మట తీరగానె విడి ♦ పింపఁబడున్ రఘువంశభూషణా. 37

ఉ॥ పుట్టినదాదిసంసరణ ♦ భూతము పట్టి ధనాదివాంఛలన్
మట్టుక త్యాగభోగముల ♦ మానియుహంబు విఘాతకర్మలన్

పొట్టినమాయనీస్మరణఁ దోసిపరంబుదృజించుకొంటినే
నుట్టికిఁబట్టికిన్ జెడిసి ♦ యుక్తిగతిన్ రఘువంశభూషణా. 38

చ॥ ఒడలివిశేషరక్తబల ♦ మున్నతరిన్ దపమాచరించి నీ
యడుగులపైని భక్తిఁగొని ♦ యానలఁదెంపఁగ లేకహంకృతిన్
గడుసుగవిట్టపీగితినిఁ ♦ గంకటిఁబట్టి రుజాబలంబునన్
దడవితినిప్పు డన్నడవ ♦ దారికటా రఘువంశభూషణా. 39

చ॥ చవిచెడెనాల్కకున్ మతికి ♦ జాడ్యముదోఁచెఁదనర్చె గుడ్డిక
న్నవముడతల్వడె న్మొగము ♦ నన్ బధిరంబుజనించె మేన్వడం
కె వెడలిరింతలోన యమ ♦ కింకరులీజడదేహి వేటకై
యెవరికదిక్కునాకభయ ♦ మిచ్చుటకున్ రఘువంశభూషణా. 40

చ॥ సకలవిఘాత హేతుకలు ♦ షవ్రజకర్దమజన్మభూమి దుః
ఖకలితమైన సంసరణ ♦ కంధిమునింగితి నీపదద్వయీ
ముకుళితభక్తికోలమున ♦ మోచనతీరముఁ జేర్పుమయ్య ర
క్షకుఁడవు నీవురక్ష్యుఁడన ♦ శక్తుఁడనేరఘువంశభూషణా. 41

చ॥ అడిగినవెల్లఁదెచ్చి యిడు ♦ నంతకుదారసుతాదు లెంత యో
యడఁకువసంచరించుఁ దుద ♦ కంగపటుత్వము తగ్గికంకటిన్
బడినతరిన్ గనంబడరు ♦ పల్కరుచాటున నూల్గుచుందురీ
ల్గడనుచు గేహి [illegible] ♦ గల్గఁగదా రఘువంశభూషణా. 42

ఉ॥ సత్వముదప్పకుండ [illegible] ♦ సంగ్రహముకున్ బొనరించి కీర్తికిన్
నిత్యమువమ్మొనెసి [illegible] నిశ్చయుఁడై యపవర్గసంగతిన్
ముత్యము రీతినిర్మల [illegible] లోకలఁ బైటనిర్వృతిన్
నృత్యముఁజేయుచుండ [illegible] గా రఘువంశభూషణా. 43

ఉ॥ మాయదమంబులోఁ [illegible] ♦ [illegible] లెట్లు జ్ఞానసం
ధాయకమైన నీదు [illegible] బుల భక్తి నిల్పి ని
శ్శ్రేయసమాప్తఁగై [illegible] గింపు మాలఘూ
పాయముభక్తరక్షణ [illegible] వంశభూషణా. 44

ఉ॥ తారకమంత్రకీర్తన సు ♦ ధారసపానముఁ జేసి ఘోర సం
సార మహాసముద్రతట ♦ సన్నిధి నెన్నఁడు జేరుకొందునో
నేరకయుంటి నెట్లయిన ♦ నీవదినాకెఱిఁగించి జన్మ బా
ధారహితంబొసంగుము ప్ర ♦ ధానముగా రఘువంశభూషణా. 45

ఉ॥ మానవజన్మమాత్ర యణు ♦ మాత్రముఁ నీపదపద్మ నిశ్చల
ధ్యానము నిల్పి జన్మ రహి ♦ తంబు వరింపక లేనిపోని శాం
తూనరకంబులోఁ బడుట ♦ కన్న వనిన్ మృగజన్మమెత్తుటే
ప్రాణికి మేలుగాఁ దలఁప ♦ వచ్చుఁ జుమీ రఘువంశభూషణా 46

ఉ॥ ధనమరివర్గవర్ధనము ♦ దారుణపాతక కర్మముఖ్య సా
ధన మమృతావరోధనము ♦ దంభముఖానగుణానలోజ్వలేం
ధనము భవానుబంధనము ♦ ధర్మవిరుద్ధ విచారణాని బం
ధనముతలంపదంధనము ♦ దండ్యులకున్ రఘువంశభూషణా. 47

చ॥ శ్రమపడి ద్రవ్యపూర్ణమగు ♦ సంచులవేలకొలందిఁ దెచ్చి శు
ల్క మొసఁగి యత్త మామలకుఁ గన్యకఁ బెండిలినై వయస్సునాం
తమయిన వెన్కవార్ధకము ♦ నన్ జవరాలినిఁ గూడి నేశముల్
విముఖుఁడుగాఁడు గేహి భవ ♦ నిందలకున్ రఘువంశభూషణా. 48

చ॥ పయిఁబయిఁ దేనెపూతగల ♦ పచ్చివిసంబులు మాటలుల్లముల్
మయములవెన్నమెత్తి నళి ♦ లల్ నడకల్ వరనున్న పైడి క
త్తి యలు రవాలసంకెలలు ♦ తేలిక చైదము లెన్నమేక వ
న్నియపులులట్ల నమ్మఁదగు ♦ నేసతులన్ రఘువంశభూషణా. 49

చ॥ ఒకవితమైన చింత తన ♦ యుల్ జనియించినదాఁక కల్గినన్
సకలవిధంబులన్ వెలితి ♦ సైపక బాగుగవారలుండు నం
తకు వెతమీరు మాటనక ♦ తన్ను భజింపని చింతప్రీతి న
య్యకుఁ గలిగించుటెన్నడిఁక ♦ నాత్మభవుల్ రఘువంశభూషణా. 50

ఉ॥ గాలికిఁబుట్టిధూళికెదు ♦ గంబడినట్లు జనించినంతనే
యాలిగెఁదల్లితండ్రి గతి ♦ యించెవయస్సున మధ్యనెన్నియో

కాలికలోఁది యిప్పటికిఁ ♦ గాంచితినైహిక సౌఖ్యమింక నా
కేలనొసంగుమా యమృత ♦ మెట్లయినన్ రఘువంశభూషణా. 51

ఉ॥ నాచరితంబు స్పష్టపడి ♦ నజడకుండినఁ దేలబల్కెదన్
యాచిన సత్యభంగమగు ♦ దారసుతోదర పోషణార్థమై
నీచులసేవఁ జేసియుప ♦ నిందలపాలయినాఁడ నీపయిన్
గాఁచెదవో త్యజించుటకుఁ గాంచెదవో రఘువంశభూషణా. 52

ఉ॥ పాఁడియుఁ బంటయున్ గలిగి ♦ పైసఁగుమాళ్ళకుటుంబభారమున్
దోఁడుగ మోయుదార సుఖ ♦ దుఃఖములన్ గనిపెట్టి సేవలన్
నిడఁగఁ జేయనొక్కయెడ ♦ నిర్వృతిఁగైకొనియీభవక్రియన్
విడఁగ రామకృష్ణయన ♦ వేడ్కగదా రఘువంశభూషణా. 53

చ॥ అతివినయంబు కార్య్య సఫ ♦ లాప్తికిఁబండిత సేవదాంభిక
ప్రీతిని నకామిషంబునకు ♦ ద్రవ్యవదాన్యము ద్రోహచింతకున్
మితవచనంబు కృత్రిమపు నిష్టపదార్థ విఘాతశక్తికిన్
గతములుబూనికేడుఁ గలి ♦ గంపరొకో రఘువంశభూషణా. 54

చ॥ శమముపహించె నేఁగవ ♦ చఁబు ధరించుట యేలధీపర
శ్రమగలదేని గూడభట ♦ సంగ్రహమేలని సర్గస త్కవి
త్వముగలదేని రాజ్యపరి ♦ పాలనమేల దమంబుగల్గినన్
విమతజయేచ్ఛయేల నర ♦ వీరులకున్ రఘువంశభూషణా. 55

చ॥ వలసినయట్లులట్టిపడఁ ♦ బల్కులఁగమ్మని జంటితేనియల్
దలఁపుల విస్తరిల్లు విష ♦ దానధనంజయ విస్ఫులింగముల్
కలుషమయక్రియల్ సుజన ♦ కంటకముల్ సడకల్పకారముల్
కలియుగమందు మర్త్యులకు ♦ లక్షణముల్ రఘువంశభూషణా. 56

చ॥ తనువుల శాశ్వతంబులుగ ♦ దా క్షణభంగుర చంచలల్ కదా
ధనములువీనికాపపడి ♦ తాసికమాసికలైన తోవలన్
జనఁదగదంచు ధూర్తనయ ♦ సంగ్రహబోధలఁజేసి యువ్వవం
చనమొనరింతు రర్థగత ♦ శాస్త్రవిదుల్ రఘువంశభూషణా. 57

ఉ॥ పత్రమువ్రాసిపద్ధతికి ♦ బద్ధులుగారదనైనఁ బాత్రతా
పాత్రతలఁ గణింప రస ♦ పాయభవస్థితి ముక్తిఁ గానరే
మాత్రము ధర్మచింతనల ♦ మానసముంచుట కొప్పరక్కటా
మాత్రబిలప్రియుల్ సుగతిఁ ♦ బొందుదురో రఘువంశభూషణా. 58

చ॥ కన్నులుదమ్మిరేకులఁట ♦ కంపుపసన్ బుసిఁగారుగోళముల్
చన్నులు పైఁడికుండలఁట ♦ నమ్యగుర్స్థలి మాంసపిండముల్
వెన్నులనంటి యాఁకులట ♦ విస్మృతకీకస పంజరంబులీ
యన్నులకై జనుల్ వలతు ♦ రాముననో రఘువంశభూషణా. 59

ఉ॥ నాగరికుల్ పరోక్షమున ♦ నవ్వెదరైహిక సౌఖ్యదూరహా
నాగతిఁ జూచివారి గమ ♦ నంబుహసింతు సమక్షమందుఁ గే
ళిగతిముక్తి యెన్నటికి ♦ లేదది యూరికి జోగివెఱ్ఱియున్
జోగికినూరువెఱ్ఱియను ♦ చొప్పుననో రఘువంశభూషణా. 60

ఉ॥ ప్రిల్లదనంబులెన్నటికిఁ ♦ బల్కఁడుసజ్జనుఁడొక్క వేళఁ దొ
ట్రిల్లిన కిన్కచేనట మ ♦ టించినమాటల నాఁడువెంటనే
మెల్లనఁదొల్కరిన్ ఘనుఁడు ♦ మించులతోవడగండ్లరాల్చినన్
మళ్ళియుసీతళత్వకలుగ ♦ మారుఁగదా రఘువంశభూషణా. 61

చ॥ వెదకిననీవిలేని యువి ♦ వేకికి సంపదలబ్బెనేనిఁ గో
ర్కఁదవిలి లంచపంచముల ♦ క్రిందవ్యయంబగుఁ గోతికెక్కఁడో
యొదవిననారికేళ ఫల ♦ మూఁడమిబోనఁ బ్రుటాన వీడకా
ప్పిదముఁగ నూతిలోనఁ బడ ♦ వేయుఁగదా రఘువంశభూషణా. 62

చ॥ తరుణులు భర్తమాట జవ ♦ దాటక నల్వురిలోన నోర్మితోఁ
దిరిగినచో వహింతురు ప ♦ తివ్రతలన్న స్థిరప్రసిద్ధినిన్
ధరణిజ సిస్నుఁబాయ కవ ♦ నంబులలోఁ జరియించి నేటికిన్
బరపుపతివ్రతామణిగ ♦ భాసిలదే రఘువంశభూషణా. 63

చ॥ నిలకడలేనివాఁడయిన ♦ నీతివిశారదుఁడంచుఁ బెన్మిటిన్
గలసివెలందు లుండుటయె ♦ గౌరవమోరున (మోయుచున్న న

ర్యాలలఁగలంపరత్న ఖని • యంచు సముద్రిని సర్వవాహినుల్
చెలియలకట్టఁ జిల్చుకొని • చేరుఁగదా రఘువంశభూషణా. 64

చ॥ కలిగినవాఁడు మర్త్యుఁడయి • గౌరవలోపము లేనివారికిన్
పలుకుటపాఁడిగాదు తన • సంగతి యెప్పటికెట్లు వచ్చునో
కలిమియు లేమియున్ నరులకుం గావటికుండలుగాన నమ్రిసం
కలనము సేకరించి బ్రతు • కన్వలయున్ రఘువంశభూషణా, 65

చ॥ ఒకటి నెఱింగి రెండిటిని • నోపికతో నెరవేర్చి మూఁడిటిన్
వికలముఁ జేసినాల్గిటిని • వేఁలిచి యైదిఁటి ముంచి యారిటన్
జికిలి చిరోసి యేఁడిటిని • జేరిచి యున్నది నేలి తొమ్మిదిన్
శుభనివితాన నొప్పఁబరి • శుద్ధుఁడు శ్రీరఘువంశభూషణా. 66

ఉ॥ పాయక వంగపండు కుల • పాసనుఁడప్పలనాయుఁడాదరా
హాయమునన్ రచింపుమని • తన్పటబాల్యమునందు సత్యనా
రాయణ నామధేయశత • రాజము నల్పతఁ దన్వితీరమిన్
వ్రాయఁగఁ జొచ్చినాఁడనిది • రంజనతో రఘువంశభూషణా. 67

చ॥ ఒకచెయి వెండియింక మఱి • యొక్కకరంబు వసిండిగాఁగ లౌ
కికమున ముక్తితోఁ బ్రవఁబరి • కింపక సొమ్ము గడించి యాలి ము
చ్చటలకునస్ కుమారుల ప • సందులకున్ గృహి వెచ్చగించి యె
న్నికగల దానధర్మముల • నేరడు శ్రీరఘువంశభూషణా. 68

ఉ॥ ఓపిక మీరగార్యముల • నోగుఁగఁ జేసిన నొక్కటేదియో
లోపము గానవచ్చునను • లోపము గానది పూర్తిగాఁక యెం
తో పరితాపమొంది తుది • తోడ్పడలేదని దూఱు దైవమున్
గోపము మీఱ గేహిభవ • కోశములో రఘువంశభూషణా. 69

చ॥ శ్రమపడ నేల సొమ్మునరు • సంస్కృతి పైఁగల కాంక్ష నూరకే
మిముసపడనొంచు దేహికిఁ • ద్రింగిన వెల్గ విత్తంబునన్ని మే
షముసఁ దొలంగుఁ గొరకయు • సత్యగవృద్ధిగ వచ్చు వారికే
తమున జలంబు లబ్బినవి • డంబమునన్ రఘువంశభూషణా. 70

ఉ॥ చచ్చినవెంటరామునకుల ♦ నంబుగనున్నకొలంది నాసయున్
విచ్చియుహెచ్చునిగ్గుపడి ? పించుఁగలంచుఁబిపాళిలిబ్బి కా
ర్చిచ్చువితంబున న్వాలిఁగి ♦ జీర్ణముగున్ క్షణభంగురంబుగాఁ
జెచ్చెరదీనికై వగవఁ జేయకుమా రఘువంశభూషణా. 71
చ॥ రుచిదళుకొత్తు నీపద స ♦ రోజములన్ శిరసావహించి సం
కుచితములేక యీభవని ♦ కుంజములో నవ్యాతంపుటామనిన్
విచికిలజన్మవాసనల ♦ వీఁగితరించుట యెన్నఁడో కదా
యుచితసుఖంబులీయఁదగు ♦ యూచెదవో రఘువంశభూషణా. 72
ఉ॥ వంచనసేయఁగా వలసి ♦ వచ్చుఁగుటుంబము నుద్ధరింపఁగా
నెంచినవాతకంబు జని ♦ యింపకమానసు గానఁబోలునో
ముంచిననొల్లనోననను ♦ ముంచిననీయదె నామభారము
తెంచినఁ బాధకమౌఁ ♦ ఐర్భాటమున్ రఘువంశభూషణా. 73
చ॥ పితృఋణము వార్జితాస్తి పర ♦ పెట్టకుటుంబనిమిత్తపోషణో
ద్దళిక యప్పుదెచ్చి ఋణ ♦ దాతల బాధఁ కోర్వలేకనన్
బ్రతిదినముషింబు నీళ్లు బ్రతిమాలుచునుంటి ఋణపాముదైనికై
గతిజలసంబ ధనము ♦ పైవడినో రఘువంశభూషణా. 74
చ॥ ప్రకృతిసజాగ్రమైనది సరి ♦ పంచకమందునఁగ్గలు జన్మలో
న ప్రకృతికన్నను పట్టితి సి ♦ ప ంబుద్ధించుట రెట్టిన ఁకిన్
విస్మృతముగా దెమోదృశులు ♦ వెతానటిఁ పఁగ ల రెకాఫ్రన్
సక్తులు నీద వాంఛ ♦ వచ్చితినో రఘువంశభూషణా. 75
చ॥ గ తిఁబట్టి మానవుఁడా ♦ కానోక వేళఁ ద్రవ్యముంబున్
సహనము లేక చూడఁబడు ♦ సహ్యాఁడగున్ మతో పుదేవతా
గృహాంగురత్న సానుగలిఁ ♦ గిరిందిగమిాదుగ మాన్పఁజెందు
సహజము పాపిలికోటులను ♦ సంస్కృతిలో రఘువంశభూషణా. 76
చ॥ సకలచరాచరాత్మకక ♦ మద్వరవాత్మ హాఃపప్రిచ రూ
పకమున నింటప్రియాంకసుల ♦ భంగురుసర్వరసప్రయుక్తమై

నికటనమాదితేయ సర ♦ ణిప్రతిసీర మఱుఁగునందు నీ
వాఁకఁడ వెసూత్రధారివయి ♦ యుండవుకో రఘువంశభూషణా, 77

చ॥ సవనమొనర్చినందుకు వి ♦ శాలఫలంబు సదాప్సరోంగనా
విపళకుచోపగూహనము ♦ విద్యలభించినయందు కుఁ ఫలం
బు వినయమర్థమబ్బుటకు ♦ ముఖ్యఫలంబువదాన్యమర్థవ
త్కవనఫలంబు నిన్నుతులఁ ♦ దన్పుటయే రఘువంశభూషణా. 78

చ॥ దురితములెన్నియేనిమడి ♦ తోనొనరించితి దంభవర్తనో
త్కరములగొంతుకల్పిసికి ♦ కాలనుఁబుచ్చితిమద్యమధ్య సం
జ్వరములునాకినప్పటికిఁ ♦ బాయఁగనైతిని దుష్టవృత్తి చె
సరణినిఁదేల్తువో ననుఁ బ్రో ♦ సన్నుఁడవై రఘువంశభూషణా.. 79

ఉ॥ ధర్మము సున్నజుట్టి యన్య ♦ తంబునకై యొడిఁగట్టిపూర్వ స
త్కర్మలఁబాతిపెట్టి నవ ♦ గారములన్మెడఁజుట్టి సంసృతిన్
నిర్మలవృత్తిఁదొట్టిశర ♦ నిర్మితపద్ధతిఁ బట్టి కేళికా
మర్మముఁజేతఁబట్టితి సు ♦ మాపయిగా రఘువంశభూషణా. 80

చ॥ నిరతినిఁ బాలతేరునజ ♦ నించితివర్ఘుల వంశదుగ్ధసా
గరహిమదీప్తి భూసురుఁడు ♦ కాగణజన్ముఁడు లౌకికుండు వే
దరతుఁడు యోగియా శుకవి ♦ తానిధియన్నయ పుత్రకుండ నా
చరితము దెల్పుకొంటిని ని ♦ జంబుగనో రఘువంశభూషణా. 81

ఉ॥ కావగదమ్ము నీశరణ ♦ కల్పితజీవనధారిఁ గానన
ద్రావిడశాఖవాఁడగవి ♦ తా పరతంత్రుఁడనన్నయాన్న మూం
బావరనందనుండ భవ ♦ బద్ధుండఁ ద్వత్పద రసద్వయీ
సేవకుఁడన్ జరామయ ♦ జీర్ణితుఁడన్ రఘువంశభూషణా. 82

చ॥ ఋజువగువర్తనంబు నశి ♦ యించిమనోగతి నంతకంతకున్
గజిబిజిగాఁగుటుంబ భర ♦ గాఢమునన్ ధనలోభపూర్ణులై
గిజగిజగింజుకొంచుఁ దల ♦ క్రిందగు తపంబొనరింపుచున్న యీ
ప్రజలకు నీతిబోధపరు ♦ పందగదా రఘువంశభూషణా 83

ఉ॥ విజయము కల్గదాయను భ ♦ వించితి లేమినిఁగల్మిపట్టదా
నిజముగ సంసృతిన్ గలుగు ♦ నిష్ఠురకష్టములార్పుకొంటకై

న జరుగ నిచ్చుచుంటిఁగ వ ♦ నంబున నీశతకంబు నీకు సా
మజకరుణానురక్తిఁ గొను ♦ మా మనుమా రఘువంశభూషణా. 84
చ॥ శ్రితులకు నిచ్చకంబులు ప ♦ చించుట పాత్రము దంభనీతి పం
డితులకు నైజ మింపులకు ♦ నిందనిసర్గము లౌకికాళికిన్
బ్రీతినలమించు గల్గుట స్వ ♦ భావము నీచుల కీర్ష్యసమ్మతం
బతివినయంబు భూస్తులకు ♦ సర్వముగా రఘువంశభూషణా. 85
చ॥ ప్రకృతియె సీతభక్తుఁడగు ♦ పావనిచిత్కళ నీవెయోంకృతి
ప్రకటపరాత్పరుండ విఁకఁ ♦ బాయక నా మొర నాలకించు ర
క్షకులెవరొకదా తెలియఁ ♦ జాలఁగనంబడ వంత రిందిరామో
త్సుకమున నైన నఁ దెల్పవిహా ♦ దోషములన్ రఘువంశభూషణా. 86
ఉ॥ నాగరికానురక్తి కమ ♦ నన్కగతిన్ గవితా విలాస గుం
జాగతమంజరీద్విపద ♦ జాతివిధానపటుత్వ శక్తిలే
దూగుటకే నెఱింగినవి ♦ యుత్పలచంపకమాలి కాళితో
స్వాగతమిచ్చుచుంటి వరు ♦ సం గొనుమా రఘువంశభూషణా. 87
చ॥ వినయముతోఁడ భోజనము ♦ఁ బెట్టినమాత్ర ఫలంబు లేదు కా
ననములలోఁ దపంబుల నొ ♦ నర్చినలాభము లేదు గంగలో
మునిఁగినయంత నేగలుగఁ ♦ బోమ ఫలంబు కలిం దద్రి శుద్ధిగా
జనసఫలంబు నీభజన ♦ సల్పుటయే రఘువంశభూషణా. 88
ఉ॥ భూరికుటుంబభారమున ♦ మున్గితగంపనశంబుగాఁక ప్ర
జ్ఞారహితుండనై పరధ ♦ నంబులఁ జౌర్య మొనర్పవంచ నా
చారములావహించుకొని ♦ జన్మకళంకముఁ దెచ్చుకొంటి నే
నూరక యెల్లు వత్సలత ♦ నో మెదవో రఘువంశభూషణా. 89
ఉ॥ మానవులన్న మాయలకు ♦ మారులునా మొరనాలకింతు రా
దీనుఁడనన్న నీవు గుణు ♦ తింపఁగలాడవు బీదసాదలన్
గానఁగుటుంబరక్షణకుఁ ♦ గవ్వయుఁ గానక యూఁడుచున్న నా
కౌసనియిమ్ము కల్మికరు ♦ ణార్ద్రుఁడవై రఘువంశభూషణా. 90
ఉ॥ ఈశతకంబు వ్రాసి పఠి ♦ యించిననారికి విన్నవారికిన్
లేశము భూరిసంస్కృతిని ♦ లేమిఁ జనింపక యుండనుత్త రా

శేశమనుష్య ధర్మనరు ♦ నీయురుపుష్పవిధి నైజంబుల౯
బేశలవృత్తిఁబంచుమని ♦ ప్రీతుఁడవైతి రఘువంశభూషణా. 91

చ॥ శరణముఁజొచ్చినన్ రిపుల ♦ ప్రోవఁ బ్రతిజ్ఞనొనర్చియున్న వా
క్స్ఫురణమె సత్యమిపుడ ♦ సుగ్రీవుఁబొగమ్ముఁదేయుసీరపా
మరపరితుష్టిగాఁగ బరి ♦ మాణగటన్ గుటింపవగ్నముల్
వరుణునకాజ్ఞయిచ్చుటయె ♦ పాడిసుమీ రఘువంశభూషణా. 92

చ॥ గదియఁగవచ్చుగన్నభరకంబొక నాఁటికిగల్గకుండని
యదివినఁగోరు వారికి శు ♦ భావహపద్ధతి సంఘటించుచుం
చుమురవగాహశాసనముఁ జొన్పునుదక్షిణనాయకత్వము౯
జదురుసగొన్నసారికి వి ♦ శాలమతి౯ రఘువంశభూషణా. 93

ఉ॥ పొంగితరంగితంబయిన ♦ మోహమున౯ రచియించినాఁడనీ
సంగతిహెచ్చరించి పర ♦ సంబుగ నీశతకంబు జిహ్వికా
లింగితసుప్రచారవిర ♦ ళీకృతికిచ్చెదఁ గప్పురంబుతో
మంగళహారతింగొనుము ♦ మానసముగా రఘువంశభూషణా. 94

ఉ॥ మించినిమేషమాత్రమున ♦ మించుబలె౯ జనియించుకల్మిచే
నించుకపిట్టిపింగఁడఁగ ♦ దెట్టిపెట్టియుఁబెట్టి త్రాపియుల
పొంచిబిగించినట్టినుఁ ♦ బోవఁగ ధన్యపరిత్యాగబుద్ధి వె
చ్చించినఁగానికల్గును ప్ర ♦ సిద్ధిగదా రఘువంశభూషణా. 95

ఉ॥ నీవినయంబు రాజవర ♦ నీతియుశిష్టజనావనైక సం
భావనగాంచి కౌశిక త ♦ పస్వివరంబుల నీయనమ్మహా
దేవశరంబుఁద్రుంచి ప్రభు ♦ తన్మిథిలాపురిలోన జానకీ
దేవిఁబెండ్లియాడవొకొ ♦ డిట్టిదై రఘువంశభూషణా. 96

చ॥ పసితనమందు నీదుబల ♦ పాటవముల్వొని కౌశికుండు రా
క్షసనిధనార్థమై బిలువఁ ♦ గాఁజనుదెందుటగాంచినీ పితృ
వ్యసనముమాన్పి లక్ష్మణ స ♦ సహాయమున౯ జని తన్మఖేంద్రము
ఖ్యసవన మర్థరాత్రిముఁగ గావవొకో రఘువంశభూషణా. 97

ఉ॥ వైభవముతోడఁజానకినిఁ ♦ బెండిలియైననుదెంచుచుండ నీ
ప్రాభవఁగని యోర్వలేక నికి ♦ రమ్మని సైకొన భార్గవుండు నీ

వభిముఖుడై వెదిగ్వజాండని బ్రి ♦ యంబులఁబల్కిన నొల్లకున్న నా
రభటిఁదదీయశక్తిని మ ♦ రల్పవె కోరఘువంశభూషణా. 93

చ॥ వశరఘుఁడుత్సహింప నయ ♦ తత్పరబుద్ధిని నిన్నుయోధ్యకుఁ
వశగతిపట్టభద్రుని నె ♦ నర్పఁగనందుకుఁగైక యోర్వలే
కశనము మానిమున్వరము ♦ లప్పుడు దెమ్మనె నాత్మపుత్రునిఁ
భృశముగఁబట్టభద్రుని నొన ♦ రించుటకై రఘువంశభూషణా. 99

చ॥ తనయునికై నిఁగల్లు మను ♦ తన్నృపుఁజేయుమనంగ కోరుఁగాఁ
కనిరపరాధివైననినుఁ ♦ గానకుఁబంపుమనంగ జెల్లునా
యనికృశియిల్లు నీజనకు ♦ నానతినిఁ శిరసావహించి కా
ననమున కాలితోఁజనవె ♦ నయుద్రిడవై రఘువంశభూషణా. 100

చ॥ గహనములోననీదుపద ♦ కంజరజంబొక యింతెసోకుటఁ
మహిళఁగదోచె బండయిది ♦ మత్సుఖజీవనహేతువైన నా
కహరిణ నేత్రిమైన బ్రితు ♦ కంగలవాఁడనె రమ్మటంచునా
గుహుఁడుపదంబులన్ గడిగి ♦ కొల్వఁడె కోరఘువంశభూషణా. 101

ఉ॥ అన్నయుఁదమ్ముఁడింద్రిశన ♦ యార్కసుతుల్ గలహించి తారకై
మున్నుసుకంపనుండలసి ♦ పో శరణార్థిగవచ్చి ఘల్మిమై
నిన్నుగనుంగొనన్ నృపతి ♦ నీతిభుజాబలశాలి వాలినా
పన్నునిఁజేయలేదె యొక ♦ బాణమునన్ రఘువంశభూషణా. 102

చ॥ ధరణిశకోసంభరిత ♦ ♦ తాపముచేత నశోకమూలమం
దరగను మూర్తిపెట్టుతిరి ♦ నబ్బురపున్ గలఁగాంచికన్నులం
దెరచిన నాంజనేయును ♦ పనీతునిముందరఁబెట్టె తెల్పవే
సరిపడనీసమాగమున ♦ సంగతులన్ రఘువంశభూషణా. 103

ఉ॥ వారిధిఁగట్టిసూక్ష్మముగ ♦ వానరసేనలతోఁడ లంకకుఁ
జేరిరహస్యవార్త గను ♦ నించివిభీషణ మైత్రినిందిజి
ద్వీరుని లక్ష్మణుండుగుదు ♦ తించివధింపఁగ రావణాసురుఁ
ఘోరరణంబులో బలిమిఁ ♦ గూల్పవె శ్రీరఘువంశభూషణా. 104

ఉ॥ హామమునందుజానకియుఁ ♦ బావనిముందర వెన్కలక్ష్మణ
స్వామియుబ్రక్కలన్ భరత ♦ శత్రుహ్నులుంతలునాల్గుమూలలన్

ప్రేమ సుకంథ రాంగద వి ♦ భీషణ జాంబవదాఖ్యు లెన్నఁగా
శ్యామలపద్మకాంతిఁ గొన వానరులకా రఘువంశభూషణా. 105

ఉ॥ ద్విజులకుఁ గల్గుఁగాకవర ♦ విద్యయుఁ బూర్ణతపో మహత్త్వముల్
విజయముఁ గల్గుఁగాక నృప ♦ వీరుల కాన్యుల కింటిలో నిధి
వణిజులు కల్గుఁగాక పశు ♦ పైఁ ధనధాన్య సమృద్ధిఁ గల్గు పా
దజులకు నీదయారసని ♦ దానమునన్ రఘువంశభూషణా. 106

ఉ॥ పాపియుఁ బాటియుల్ గలిగి ♦ వర్ధిలుచుందురు గాక హైందవుల్
క్రీడల గోనముల్ని యెకఁ ♦ గింపకయుందురు గాక గోప్యముల్
పోరిడ తనంబులన్నిఁటిగి ముట్టకయుందురు కాక దోషముల్
పీడరుగాక నీపదర ♦ విందములన్ రఘువంశభూషణా. 107

ఉ॥ భక్తిరసప్రధానముగ ♦ వ్రాసితి నీశతకంబు దోషసం
యుక్తఁగవిత్వలక్షణము ♦ నొజ్జలి శగ్గర చేర్చి యుండమిన్
భుక్తఫలంబులన్ శబరి ♦ బోనము పెట్టఁ భుజింపవోకొ యా
సక్తిఁగ దేవి పట్టిచను ♦ సంగొనుమా రఘువంశభూషణా, 108

ఉ॥ సలుపసుపక్రమించితి న ♦ శక్తిని బొబ్బిలిలోన యుండఁగా
నలువది నాలుగేండ్ల జత ♦ నన్ విజయాహ్వయ పట్టణంబులో
పలఁబడి పూర్తిఁ జేసితి భ ♦ వచ్చరణాంకిత భక్తియుక్తి వ
ర్ధుల్ గోలజుండ బుద్ధికవి ♦ సంఖ్యుడనే రఘువంశభూషణా 109

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీ — శ్రీ — శ్రీరామార్పణమస్తు.

